

మహేశ్వరం ఎమ్మెల్యేగా గెలుపొందిన సబితాఇంద్రారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎన్టీఆర్‌నగర్ ముదిరాజ్ సంఘం ప్రతినిధులు కుమార్ ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్, ఎల్ఎమ్ ముదిరాజ్, వెంకటేశ్ ముదిరాజ్, శ్రీనయ్య ముదిరాజ్, బండారి మల్లేశ్ ముదిరాజ్ – ఆర్కేపురం, జనవరి 5



ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు, ఎంపీటీసీ తాండ్ర ఇందిరమ్మ దేవేందర్‌తో పాటు సాయిరెడ్డిగూడ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు – కందుకూరు, జనవరి 5



రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంకను కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతున్న రేషన్ డీలర్ల సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పులిమామిడి లక్ష్మీనారాయణగౌడ్, సంఘం నాయకులు – కందుకూరు, జనవరి 5



వనభోజనాల్లో భాగంగా మహేశ్వరం ఆర్టీసీ డిపోలో ఉద్యోగులకు భోజనాలు వడ్డిస్తున్న డీఎం. ఎం.మోహన్‌రెడ్డి. చిత్రంలో సీఐ అంజమ్మ, ఆర్టీసీ ఉద్యోగులు కిశోర్, ప్రమీల, శంకర్‌నాయక్, అక్తర్‌పాషా, పెంటేశ్, జితేందర్, రమేశ్, లోకేశ్ తదితరులు – మహేశ్వరం, జనవరి 5



జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్‌ను వేర్వేరుగా కలిసి మూడు నెలలకు ఒకసారి పాలకమండలి సమావేశాన్ని ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేస్తున్న సరూర్‌నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి – ఆర్కేపురం, జనవరి 5

## ప్రతి ఇంటా అయోధ్య రాముడి అక్షింతలు



సిటీబ్యూరో, జనవరి 5(నమస్తే తెలంగాణ): టీచర్స్ కాలనీ పరిధిలోని సర్వే నంబర్ 33లో శుక్రవారం ఉదయం 8.30 గంటల నుంచి 11.30 వరకు అయోధ్య రాముడి అక్షింతలు ప్రతి ఇంటా వితరణ కార్యక్రమం నిర్వహించారు. టీచర్స్ కాలనీ అధ్యక్షుడు కె.జగన్‌రెడ్డి, జనరల్ సెక్రెటరీ జెల్ల శ్రీనివాస్ గౌడ్, హనుమాన్ టెంపుల్ అధ్యక్షుడు పి.రామచంద్రయ్య, వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పడకేసిన పారిశుధ్యం



మీర్‌పేట పెద్ద చెరువు సమీపంలో రోడ్డుపై పోసిన మట్టి దిబ్బలు

బడంగ్‌పేట, జనవరి 5: మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్యం పడకేసింది. చెరువుల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి రోడ్లకు అడ్డంగా వేశారు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మీర్‌పేట పెద్ద చెరువు సుందరీకరణ పనుల్లో భాగంగా చెరువులో నుంచి తీసిన చెత్త, పెద్ద పెద్ద మట్ట దిబ్బలు రోడ్డుపై పోసి సంవత్సరాలు గడుస్తున్నా.. ఇప్పటివరకు తొలగించడం లేదని.. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అసలే ఇరుకు రోడ్డు.. ఆపై శ్మశాన వాటిక పక్కన ఉంది. అదే రోడ్డుపై చెరువులోంచి తీసిన చెత్త, కళేబరాలతో కూడిన వ్యర్థాలు రోడ్డుపై వేయడంతో దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు, వాహనదారులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

### డీఈతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తా



మీర్‌పేట పెద్ద చెరువు సుందరీకరణ పనుల్లో భాగంగా చెరువులో తీసిన పూడికను హెచ్ఎండీఏ అధికారులు రోడ్డుపై పోశారు. చెత్తను నాగోల్‌కు తరలిస్తున్నాం.. కానీ చెత్తతో పాటు మట్టి దిబ్బలు తరలిస్తే అక్కడి అధికారులు అడ్డుకుంటున్నారు. విషయాన్ని డీఈ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తాం. రోడ్లపై చెత్తవేయకుండా చర్యలు తీసుకోవాలని శానిటేషన్ ఇన్‌స్పెక్టర్‌కు ఆదేశాలు జారీచేశాం.

– కమిషనర్ వాణి రెడ్డి

## అనాథలను ఆదుకోవాలి



అనాథ విద్యార్థులకు విందు భోజనం ఏర్పాటుచేసి పరీక్షా ప్యాడ్స్ అందజేస్తున్న హై కోర్ట్ లాయర్ గాజుల దయాశంకర్

ఆర్కేపురం, జనవరి 5 : సమాజంలోని అనాథ విద్యార్థులను చేరదీసి విద్యా బుద్ధులు నేర్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఆదరణ అనాథాశ్రమ సేవలు వెలకట్టలేనివని హై కోర్ట్ లాయర్ గాజుల దయాశంకర్ తెలిపారు. దయా శంకర్ కుమారుడు మాస్టర్ భువన్‌తేజ జన్మదిన వేడుకలను సరూర్‌నగర్ డివిజన్‌లోని ఆదరణ అనాథాశ్రమంలోని విద్యార్థుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వింధు భోజనం ఏర్పాటు చేసి నోట్ బుక్స్, పరీక్షా ప్యాడ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదరణ అనాతాశ్రమ నిర్వాహకుడు జాడి మాధవరావు, జాడి పూజ తదితరులు ఉన్నారు.

## సైన్స్‌లో వస్తున్న మార్పులకు అనుగుణంగా తయారుకావాలి

- ఇస్రో సైంటిస్ట్ ఈ.శివశంకర్

ఆర్కేపురం, జనవరి 5 : విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య ఎంతో అవసరమని ఇస్రో సైంటిస్ట్ ఈ.శివశంకర్ తెలిపారు. శుక్రవారం ఆర్కేపురం డివిజన్ భాష్యం పాఠశాల 13వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన శివశంకర్ జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. విద్యార్థులు చంద్రయాన్ –2 ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో సైన్స్‌లో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు తయారు కావాలని సూచించారు. యువత దేశానికి తమ వంతు సేవ చేయాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతికతో ఆలరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జి అంకమ్మరావు, మెజీషియన్ రామ్ అఖిల్, ప్రిన్సిపాల్ అప్పారావు, లిటిల్ చాంప్స్ ప్రిన్సిపాల్ అనుపమ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బినామీల చేత రేషన్ దుకాణాలు నడిపిస్తే చర్యలు

కందుకూరు, జనవరి 5 : రేషన్ దుకాణాలను బినామీలు నడిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సివిల్ సప్లయ్ డిప్యూటీ తాసీల్దార్ మాచన రఘునందన్ తెలిపారు. శుక్రవారం కందుకూరు మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. చాలా గ్రామాల్లో డీలర్లు కాకుండా వారి పేరు మీద అనేక మంది బినామీలు సంవత్సరాల తరబడి దుకాణాలను నడిపిస్తున్నారని.. అలాంటి వారి పట్ల చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారి డీలర్ షిప్‌లను రద్దు చేస్తామని వివరించారు. డీలర్ పేరు ఉన్న వారి కంటుంబ సభ్యులు తప్పా ఇతరులు నడిపించవద్దని సూచించారు.

# తొవ్వారు వదిలేశారు

- అర్ధాంతరంగా నిలిపిన సీసీ రోడ్డు నిర్మాణ పనులు
- వాహనదారుల రాకపోకలకు ఇబ్బందులు
- పట్టించుకోవాలని స్థానికుల వేడుకోలు



హయత్‌నగర్ ఓల్డ్ విలేజీ నేతాజీనగర్‌కు వెళ్లే రోడ్డులో నిలిచిపోయిన సీసీ రోడ్డు

హయత్‌నగర్, జనవరి 5: ఒకపక్క ముమ్మరంగా సాగుతున్న జాతీయ రహదారి విస్తరణ నిర్మాణ పనులు, మరోపక్క మున్సిపల్ అధికారుల అలసత్వం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులను అర్ధాంతరంగా నిలిపివేయడంతో స్థానిక కాలనీవాసులు, వాహనదారులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే... హయత్‌నగర్ డివిజన్‌లోని ఓల్డ్ విలేజ్ నేతాజీనగర్ కాలనీలో సదరు కాంట్రాక్టర్ అర్ధాంతరంగా సీసీ రోడ్డు పనులను వదిలేయడంతో విజయవాడ జాతీయ రహదారి నుంచి నేతాజీనగర్ కాలనీలోకి వెళ్లే వాహనదారులకు ఇబ్బందులు కలుగుతున్నాయి. మెయిన్ రోడ్డులో శ్రీరాఘవేంద్ర హోటల్ వద్ద నుంచి యూటర్న్ తీసుకుని రాకపోకలు సాగించాల్సి వస్తుంది. దాంతో నిత్యం అదేరోడ్డు రద్దీగా ఉంటుంది. జాతీయ రహదారి విస్తరణ పనులు ముమ్మరంగా సాగుతుండటంతో కాలనీలకు వెళ్లే సబ్ రోడ్లన్నీ రద్దీగా మారుతున్నాయి. ముందుగా వెళ్లిన ఏదైన వాహనాన్ని నిలిపితే ఆయా ప్రాంతమంతా ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది. దాంతో వాహనదారులు అరగంటపాటు ట్రాఫిక్‌లో ఉండాల్సిన దుస్థితి దాపురించిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవచూపి అర్ధాంతరంగా నిలిపిన సీసీరోడ్డును పూర్తి చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

## నేడు కొబ్బరికాయల వేలం పాట

మహేశ్వరం, జనవరి 5: శివగంగ రాజరాజేశ్వరి దేవాలయంలో శనివారం 6న ఉదయం 10 గంటలకు కొబ్బరికాయలు అమ్ముకొనుటకు, కొబ్బరి చిప్పలు సేకరించుటకు, పూజా సామగ్రి అమ్ముకొనుటకు బహిరంగ వేలం పాటను నిర్వహిస్తున్నామని దేవాలయ చైర్మన్ నిమ్మగూడెం సుధీర్‌గౌడ్, ఈవో మురళీ కృష్ణ తెలిపారు. దేవాలయ ప్రాంగణంలో బహిరంగ వేలం పాటను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఆసక్తి గల వారు పైన పేర్కొన్న వాటిపై డిపాజిట్ రూ.10 వేలు చెల్లించాలని వారు ఒక ప్రకటనలో కోరారు.